అందోల్: ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్న చేస్తున్న పంచాయతీ కార్మికులు

హత్నూర: ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న పంచాయతీ కార్మికులు

# జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

అందోల్, ఆగస్టు 8: పంచాయతీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ అందోల్ డివిజన్ కార్యదర్శి విద్యాసాగర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఎంపీడీవో సతీశ్‌కు కార్మికులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కార్మికుల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని, వేతనం రూ.9,500 ఇవ్వాల్సి ఉండగా తక్కువ వేతనం ఇస్తున్నారని వాపోయారు. పంచాయతీ కార్మికులను వేధింపులకు గురిచేస్తున్న కార్యదర్శులపై చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో కార్మికులు విరేశం, దుర్గేశ్, పెంటయ్య, మల్లేశం, మహేందర్, రాములు పాల్గొన్నారు.

***కనీస వేతనం రూ.21 వేలు ఇవ్వాలి***

సదాశివపేట, ఆగస్టు 8: పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, కార్మికులకు పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ.21 వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్ డిమాండ్ చేశారు. గురువారం సీఐటీయూ ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఒక రోజు సమ్మె చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు కార్మికులను పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. కార్యక్రమంలో పంచాయతీ యూనియన్ జిల్లా కార్యదర్శి దశరథ్, నాయకులు శేఖర్, సంజీవులు, నగేశ్, ఆనందం, మహేశ్, రాంచందర్, మహిపాల్, పోచయ్య, యాదమ్మ, సుమలత పాల్గొన్నారు.

సదాశివపేట: మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్

### వినతిపత్రం అందజేత

హత్నూర, ఆగస్టు 8: తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ హత్నూర మండలంలోని పలు గ్రామాల పారిశుధ్య కార్మికులు గురువారం ఆందోళన వ్యక్తం చేసి ఎంపీడీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో ఏండ్లుగా పని చేస్తూ చాలీచాలని వేతనాలతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన విధంగా పారిశుధ్య కార్మికులకు వేతనాల పెంపుదలతోపాటు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. కార్మికులకు ఈఎస్ఐ, పీఎఫ్, ప్రమాద బీమా, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ అమలు చేయాలని కోరారు.

# వారంలో 135 ఫోన్లు రికవరీ

**ఎస్పీ చెన్నూరి రూపేశ్**

సంగారెడ్డి, ఆగస్టు 8: వారంలో 135 ఫోన్లు రికవరీ చేశామని ఎస్పీ చెన్నూరి రూపేశ్ తెలిపారు. ఎస్పీ కార్యాలయంలో సెల్‌ఫోన్లు పోగొట్టుకున్న బాధితులకు ఫోన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఫోన్ పోగొట్టుకున్న బాధితులు వెంట నే సీఈఐఆర్‌లో నమోదు చేసి సమీప పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలన్నారు. సెల్‌ఫోన్ల రికవరీకి జిల్లాలో ప్రత్యేక టీం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జనవరి నుంచి ఇప్పటివరకు వచ్చిన 3501 దరఖాస్తులలో 1604 ఫోన్లను గుర్తించి 941 ఫోన్లను రికవరీ చేసి బాధితులను అందించినట్లు చెప్పారు. గురువారం మొబైల్ రికవరీ మేళా నిర్వహించి బాధితులకు ఫోన్లు అప్పగించినట్లు పర్యవేక్షించారు. సైబర్ నేరాలతో అప్రమత్తంగా ఉండాలని, అనవసర లింకులను ఓపెన్ చేయొద్దని సూచించారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే 1930కు గానీ, సైబర్ క్రైమ్ (https://www.cybercrime.gov.in)లో గానీ ఫిర్యాదు చేయాలని సూచించారు.

బాధితులకు సెల్ ఫోన్లు అందజేస్తున్న ఎస్పీ చెన్నూరి రూపేశ్

***త్వరలో పోలీస్‌స్టేషన్ నిర్మాణం***

బొల్లారం, ఆగస్టు 8: బొల్లారంలో పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు కేటాయించిన స్థలంలో త్వరలో భవన నిర్మాణ పనులు చేపట్టేలా చర్యలు తీసుకుంటామని ఎస్పీ చెన్నూరి రూపేశ్ అన్నారు. గురువారం బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో ఎస్పీ పర్యటించారు. ఈ సందర్భంగా ఔటర్ సర్వీస్ రోడ్డు సమీపంలోని ఆదర్శ పాఠశాల పక్కన పోలీస్ స్టేషన్ నిర్మాణానికి కేటాయించిన ఎకరం స్థలాన్ని పరిశీలించారు. త్వరలో అధునాతన పోలీస్ స్టేషన్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు. స్టేషన్ భావన నిర్మాణ ప్లాన్‌ను పరిశీలించారు. అడిషనల్ ఎస్పీ సంజీవరావు, డీఎస్పీ రవీందర్ రెడ్డి, సీఐలు గంగాధర్, సదా నాగరాజు, ఎస్సై దశరథ్ పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత



సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

కోహీర్, ఆగస్టు 8: జహీరాబాద్‌కు చెందిన 30మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే మాణిక్‌రావు అందజేశారు. గురువారం జహీరాబాద్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 30మందికి రూ.8 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తమకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందించినందుకు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమం లో మాజీ కౌన్సిలర్ నామ రవికిరణ్ గుప్తా, బండిమోహన్, యాకూబ్, అబ్దుల్లా, పద్మజ, తలసీదా స్‌గుప్తా, గణేశ్, చంద్రయ్య, నరేశ్‌రెడ్డి, లక్ష్మీకాంత్, పండరినాథ్ ఉన్నారు.

యంత్రాలపై అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్త విజయ్‌కుమార్

### సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

న్యాల్‌కల్, ఆగస్టు 8: చెరుకు సాగులో అధిక దిగుబడులను సాధించేందుకు యాజమాన్య పద్ధతులు, సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులకు అందుబాటులోకి తేవాలని మండలంలోని బసంత్‌పూర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ పరిశోధన కేంద్రంలో చెరుకు అభివృద్ధి సంస్థ రాష్ట్ర ప్రధాన శాస్త్రవేత్త విజయ్‌కుమార్ అన్నారు. ఎన్ఎస్ఎల్ కృష్ణవేణి చెక్కర కర్మాగారం ఆధ్వర్యంలో మేనేజ్‌మెంట్ ట్రైనీ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమం గురువారంతో ముగిసింది. అధునిక వ్యవసాయ యంత్రాల వినియోగంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ ఫాతిమా, విజయలక్ష్మి, ఎన్ఎస్ఎల్ చక్కర కర్మాగారం జనరల్ మేనేజర్ రామ్మోహన్‌రావు పాల్గొన్నారు.

### చెరుకు రైతులు అధైర్యపడొద్దు

ఝరాసంగం, ఆగస్టు 8: నియోజకవర్గంలోని చెరుకు రైతులు అధైర్య పడొద్దని, నవంబర్‌లో చెరుకు క్రషింగ్‌ను ప్రారంభిస్తామని మాటూర్ గోదావరి గంగా చెక్కర కర్మాగారం ఎండీ సచిన్‌గోయల్ అన్నారు. గురువారం మండల పరిధిలోని బర్దీపూర్, మాచనూర్, ఎల్గోయి గ్రామాలకు చెందిన చెరుకు రైతులతో సమావేశం నిర్వహించారు. చెరుకును కర్మాగారానికి తరలించిన 15 రోజుల్లో రైతు ఖాతాల్లో డబ్బులు జమ చేస్తామని, రాష్ట్రంలో ఏ కార్మాగారం అత్యధిక ధరను చెల్లిస్తుందో దాన్ని పరిగణలోకి తీసుకుంటామని తెలిపారు. రమేశ్‌పాటిల్, రాచన్న, గుండప్ప, అమృతయ్య స్వామి, ఏసన్న, శివన్న పాల్గొన్నారు.

### 'బోదకాలు'పై అవగాహన

గుమ్మడిదల, ఆగస్టు 8: బోదకాలు, నులి పురుగుల నివారణపై పీహెచ్‌సీలో అవగాహన కల్పించారు. గురువారం మండలంలోని కానుకుంట ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో డాక్టర్ ప్రత్యూషా సిబ్బందితో కలిసి జాతీయ ఫైలేరియా, నులిపురుగుల నివారణపై అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లకు అవగాహన కల్పించారు. ఈ సదర్భంగా డాక్టర్ మాట్లాడుతూ ఈ నెల 10 నుంచి 25వ తేదీ వరకు అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఫైలేరియా సోకకుండా ఆరోగ్య సిబ్బంది ఇచ్చే మాత్రలు మింగాలని సూచించారు.

### అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ

సిర్గాపూర్, ఆగస్టు 8: సిర్గాపూర్‌లోని అంగన్‌వాడీ కేంద్రాలను ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుజాత గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఐదేండ్ల లోపు ఉన్న పిల్లల ఎత్తు, బరువును ప్రతి నెలా నమోదు చేయాలని టీచర్‌కు సూచించారు. అతి తక్కువ బరువు ఉన్న చిన్నారులకు అదనంగా ఆహారం, బాలామృతం ప్లస్ ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో టీచర్లు పార్వతి, సావిత్రి, పుష్పలత, మస్రత్‌బీ తదితరులు ఉన్నారు.

### వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

కోహీర్, ఆగస్టు 8: హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో ఈ నెల 11న నిర్వహించే సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతిని విజయవంతం చేయాలని జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్ కోరారు. గురువారం జహీరాబాద్ పట్టణంలో కల్లుగీత కార్మికుల అమరుల యాదిలో చైతన్యయాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకల గోడపత్రికను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ మురళీకృష్ణాగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, ఎంజీ రాములు పాల్గొన్నారు.

# లాయర్లపై దాడిని నిరసిస్తూ ఆందోళన

సంగారెడ్డి, ఆగస్టు 8: జనగామలో న్యాయవాదులు అమృత్‌రావు, కవితలపై దాడి చేసిన పోలీసు అధికారులను సస్పెండ్ చేయాలని సంగారెడ్డిలో న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన తెలిపారు. గురువారం పట్టణంలోని జిల్లా కోర్టులో న్యాయవాదులపై జరిగిన దాడిని నిరసిస్తూ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు విధులను బహిష్కరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బార్ అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ జనగామలో లాయర్లపై దాడి చేసిన ఇన్‌స్పెక్టర్, సబ్-ఇన్‌స్పెక్టర్లను విధుల నుంచి సస్పెండ్ చేసి న్యాయవ్యవస్థను రక్షించాలని కోరారు. బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు అంబరీశ్, ఆంజనేయులు, విజయ్‌కుమార్, లలిత పాల్గొన్నారు.

సంగారెడ్డి జిల్లా కోర్టు ఎదుట ఆందోళన చేస్తున్న న్యాయవాదులు

# పెన్షనర్లకు హెల్త్‌కార్డులివ్వాలి

రామచంద్రాపురం, ఆగస్టు 8: రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్లకు వెంటనే హెల్త్ కార్డులు అందజేయాలని ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర సెక్రటరీ జనరల్ చంద్రశేఖర్ అన్నారు. గురువారం ఆర్సీపురంలోని రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కార్యాలయ ఆవరణలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డిని కలిసినట్లు తెలిపారు. రిటైర్డ్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లినట్లు చెప్పారు. పెన్షనర్లకు వెంటనే హెల్త్ కార్డులు అందజేసి, అన్ని దవాఖానల్లో ఉచితంగా, లేదా తక్కువ ఖర్చుతో చికిత్స అందించేలా ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. పెన్షనర్లకు ఐటీ నిబంధనలను ఎత్తివేయాలన్నారు. ప్రతి మండలంలో సంఘం భవనం ఏర్పాటు చేయించేలా ప్రయత్నాలు సాగుతున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నర్సారెడ్డి, ప్రధాన కార్యదర్శి మురళీధర్, ఆర్సీపురం అధ్యక్షుడు శంకరం గౌడ్, అసోసియేట్ అధ్యక్షుడు నాగభూషణం, ఉపాధ్యక్షుడు మోహన్‌రెడ్డి, కోశాధికారి బస్వరాజ్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న చంద్రశేఖర్

# బదిలీల్లో పారపాట్లను సరిచేయాలి

అందోల్‌లో సభ్యత్వం నమోదు చేయిస్తున్న టీపీటీఎఫ్ నాయకులు

అందోల్, ఆగస్టు 8: ఇటీవల జరిగిన టీచర్ల బదిలీల్లో జరిగిన పొరపాట్లను సవరించాలని, అర్హులైన ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని టీపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్లు గోవింద్‌రెడ్డి, సోమశేఖర్ డిమాండ్ చేశారు. గురువారం అందోల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిల్లా ఉపాధ్యక్షుడు నాసర్‌పటేల్‌తో కలిసి టీపీటీఎఫ్ సభ్యత్వ నమోదును ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీఆర్సీ అమలు చేయాలని, సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు చంద్రప్రకాశ్, సాయిలుచారి, అజీం, సర్పరాజ్, కృష్ణ, అనిల్ పాల్గొన్నారు.

### ధ్యానంతో ఒత్తిడి దూరం

పటాన్‌చెరు, ఆగస్టు 8: ధ్యానంతో ఒత్తిడి దూరం అవుతుందని విపాసనా యోగా శిక్షకుడు డాక్టర్ భాస్కర్ అన్నారు. గురువారం గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీలో యోగాపై అవగాహన కల్పించారు. ఒత్తిడి నుంచి బయటపడాలంటే ధ్యానం ఒక్కటే మార్గమన్నారు. సవాళ్లను అధిగమించడానికి ధ్యానం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. విపాసనా పద్ధతి, మానసిక స్పష్టత, భావోద్వేగ స్థిరత్వం, వ్యక్తి శ్రేయస్సును కల్గించే శక్తివంతమైన సాధనంగా ఉపయోగపడుతుందన్నారు. గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ శివకుమార్ మాట్లాడుతూ ధ్యానం సాధన కాదని, మనల్ని మనం బాగా అర్థం చేసుకోవడానికి, సమతుల్య జీవితాన్ని గడపడానికి ఉపయోగపడుతుందన్నారు. విపాసనా ధ్యాన సూత్రాలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో విపాసనా యోగా శిక్షకుడు మార్కండేయులు, పీటీ రెడ్డి, కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ గటాడి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

యోగా శిక్షకులకు జ్ఞాపికను అందజేస్తున్న గీతం ప్రతినిధులు

### కేసుల పురోగతిపై ఆరా

బొల్లారం, ఆగస్టు 8: ఐడీఏ బొల్లారం పారిశ్రామిక వాడలోని పోలీస్‌స్టేషన్‌ను అడిషనల్ ఎస్పీ సంజీవరావు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ పరిసరాల తోపాటు సిబ్బంది విధులు, అధికారుల పనితీరును పరిశీలించారు. స్టేషన్ పరిధిలో నమోదైన కేసుల వివరాలు, వాటి స్థితిగతులపై ఆరా తీశారు. శాంతి భద్రతల పర్యవేక్షణలో అప్రమత్తంగా ఉండాలన్నారు. సీఐ గంగాధర్, ఎస్సై దశరథ్ ఉన్నారు.

### 'కస్తూర్బా'కు బడి మానేసిన బాలిక

చదువు మానేసిన బాలికకు కస్తూర్బాలో చేర్పిస్తున్న అధికారులు

సిర్గాపూర్, ఆగస్టు 8: మండల పరిధిలోని జీవులాతండాకు చెందిన బాలిక మంగుబాయిని గురువారం అధికారులు కస్తూర్బా విద్యాలయంలో చేర్పించారు. అర్ధంతరంగా చదువు మానేసి పనులు చేస్తున్న ఈ బాలికను మండల సీఆర్‌పీ గుర్తించారు. ఈ విషయాన్ని సిర్గాపూర్ స్కూల్ కాంపెక్స్ జీహెచ్‌ఎం నాగారం శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం తండాలో బాలిక తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చి సిర్గాపూర్ కేజీబీవీలో ప్రిన్సిపాల్ లలిత సమక్షంలో 6వ తరగతిలో చేర్పించారు.

### 12న మున్సిపల్ కార్యాలయం ముట్టడి

కరపత్రం ఆవిష్కరిస్తున్న నాయకులు

కోహీర్, ఆగస్టు 8: జహీరాబాద్ ప్రజల సమస్యలను పరిష్కరించడంలో విఫలమైనందున ఈ నెల 12న మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని సీపీఎం ఏరియా కమిటీ సభ్యుడు మహిపాల్ తెలిపారు. గురువారం జహీరాబాద్ పట్టణంలోని పలు వార్డుల్లో బస్తీబాట నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్తీ బాటలో తెలుసుకున్న సమస్యలను అధికారులకు మరోసారి వివరిస్తామన్నారు. వారు సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళనలు తీవ్రతరం చేస్తామన్నారు.

### సెల్ఫ్ రిపోర్టింగ్‌కు నేటితో ఆఖరు

సంగారెడ్డి కలెక్టరేట్, ఆగస్టు 8: డిగ్రీ కళాశాలలో ప్రవేశానికి సంబంధించి దోస్త్ స్పెషల్ ఫేజ్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేసుకోవడానికి గడువు శుక్రవారంతో ముగుస్తుందని తారా ప్రభుత్వ, జిల్లా ఐడీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కేఎస్ఎస్ రత్నప్రసాద్ గురువారం ప్రకటనలో తెలిపారు. ఈ నెల 6న స్పెషల్ ఫేజ్ సీట్ అలాట్‌మెంట్ జరిగిందని, 7 నుంచి 9 వరకు ఆన్‌లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ పూర్తవుతుందన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

### దోమల నివారణకు చర్యలు

బొల్లారం, ఆగస్టు 8: మున్సిపాలిటీ పరిధిలోని శ్రీరామ్ నగర్ కాలనీలో గురువారం చైర్‌పర్సన్ రోజాబాల్‌రెడ్డి, కమిషనర్ మంగతాయారు పర్యటించారు. దోమల నివారణ చర్యల్లో భాగంగా మాధవానికుంటలో పారిశుధ్య కార్మికులతో ఆయిల్ బాల్స్ వేయించారు. సీజనల్ వ్యాధులు సోకకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని స్థానికులకు సూచించారు. కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ శైలజాపుండరీకం, ఆర్వో నర్సింహులు, ఏఈఈ కిష్టయ్య, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వినోద్‌కుమార్ పాల్గొన్నారు.

# తక్కువ ధరలకే మెరుగైన సేవలు

సంగారెడ్డి పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న బీఎస్ఎన్ఎల్ ఉద్యోగులు

**బీఎస్ఎన్ఎల్ ఉద్యోగుల ర్యాలీ**

సంగారెడ్డి, ఆగస్టు 8: భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (బీఎస్ఎన్ఎల్)సంస్థ ప్రైవేటుకు ధీటుగా తక్కువ ధరలకే వినియోగదారులకు మెరుగైన సేవలు అందిస్తున్నదని మెదక్ పీజీఎంటీడీ హెడ్ రాజరాజేశ్వరి తెలిపారు. గురువారం పట్టణ బైపాస్ రోడ్డులోని ఆ సంస్థ కార్యాలయం నుంచి ప్రభుత్వ అతిథి గృహం, కొత్త బస్టాండ్, ఐటీఐ మీదుగా కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఉద్యోగులు బీఎస్ఎన్ఎల్‌లో కొత్తగా వచ్చిన పథకాలను ప్రచారం చేస్తూ కరపత్రాలు, ప్లకార్డ్స్‌తో నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంస్థ ప్రతిష్టను పెంచుకోవాలనే సంకల్పంతో ర్యాలీ నిర్వహించామన్నారు. ప్రైవేట్‌కు దీటుగా బీఎస్ఎన్ఎల్ ప్రభుత్వ రంగ సంస్థను కాపాడి వినియోగదారులకు సేవలు అందించేందుకు కృషి చేస్తామన్నారు. ప్రతి ఇంటికీ బీఎస్ఎన్ఎల్ సేవలు అందుబాటులోకి తెస్తామని, ప్రజలకు నాణ్యమైన సేవలందిస్తామన్నారు. తక్కువ ధరలో అన్‌లిమిటెడ్ కాల్స్, డాటా అందిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో డీజీఎం శివరాం ప్రసాద్, ఏజీఎంలు నాగేశ్వర్‌రావు, బాలాజీ, జగన్, లక్ష్మణ్, ఎలమందయ్య పాల్గొన్నారు.

# బాధిత రైతులకు న్యాయం చేయాలి

కంది, ఆగస్టు 8: రీజినల్ రింగ్ రోడ్డులో భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి జయరాజు డిమాండ్ చేశారు. కొండాపూర్ మండలం గిర్మాపూర్, సదాశివపేట మండలం పెద్దాపూర్ గ్రామాల్లో బలవంతపు భూ సేకరణ ఆపాలని డిమాండ్ చేస్తూ గురువారం ధర్నాకు దిగిన సీపీఎం నాయకులు, రైతులను అరెస్టు చేసి కంది మండలం ఇంద్రకరణ్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. రీజినల్ రింగ్ రోడ్డు భూ సేకరణ సర్వేను ఆపాలంటూ పోలీస్‌స్టేషన్‌లో నిరసనకు దిగారు. ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం ఎంత ఇస్తున్నారో చెప్పకుండా ఇష్టానుసారంగా సర్వే చేయడం సరైంది కాదని మండిపడ్డారు. భూ సేకరణ చట్టం ప్రకారం రైతులకు ఇష్టం లేకుండా సర్వే ఎలా చేస్తారని ప్రశ్నించారు. భూ బాధితులకు ప్రభుత్వ ఉద్యోగం, 600 గజాల ఇంటి స్థలం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అక్రమ అరెస్టులకు భయపడేది లేదని, రైతులకు న్యాయం చేసేంత వరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు. అరెస్ట్ అయిన వారిలో సీపీఎం నాయకులతో పాటు రైతులు రమేశ్, నాగేశ్వర్, అశోక్, సంగమేశ్వర్, కృష్ణుడు, మహేశ్, రాము, నాగరాజు, మనీష్, రాములు, పండరి తదితరులు ఉన్నారు.

ఇంద్రకరణ్ పోలీస్‌స్టేషన్‌లో నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు, రైతులు

# ముమ్మరంగా వాహన తనిఖీలు



న్యాల్‌కల్: ముంగి చౌరస్తాలో వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

న్యాల్‌కల్, ఆగస్టు 8: గంజాయి, డ్రాగ్స్, మద్యం అక్రమ రవాణా కాకుండా పోలీసులు నిఘా పెంచారు. ప్రధాన రోడ్డు మార్గాల్లో డాగ్ స్క్వాడ్లతో ముమ్మరంగా వాహన తనిఖీలు చేపట్టారు. ఎస్పీ చెన్నూరి రూపేశ్ ఆదేశాల మేరకు జహీరాబాద్ రూరల్ సీఐ జక్కుల హనుమంత్ ఆధ్వర్యంలో గురువారం మండలంలోని ముంగి చౌరస్తాలో వాహనాలను తనిఖీ చేశారు. సరైన పత్రాలు లేని, మద్యం సేవించి వాహనం నడిపిన వారిపై కేసులు నమోదు చేశారు. కార్యక్రమంలో రాయికోడ్, ఝరాసంగం ఎస్ఐలు కృష్ణయ్య, నరేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

***వస్తాపూర్‌లో..***

కోహీర్, ఆగస్టు 8: జహీరాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ సీఐ హనుమంతు ఆధ్వర్యంలో పట్టణంలోని పస్తాపూర్ రహదారిపై గురువారం వాహనాలను తనిఖీ చేశారు. మద్యం తాగి, నంబర్ ప్లేట్ లేకుండా వాహనం నడిపితే సీజ్ చేస్తామని హెచ్చరించారు. రూరల్ ఎస్సై కృష్ణయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

# సందడిగా స్వచ్ఛదనం- పచ్చదనం

సంగారెడ్డి కలెక్టరేట్: అంబేద్కర్ మైదానంలో మొక్కలు నాటుతున్న అధికారులు

సంగారెడ్డి కలెక్టరేట్, ఆగస్టు 8: జిల్లా వ్యాప్తంగా స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాలు జోరుగా సాగుతున్నాయి. గురువారం జిల్లాలోని గ్రామాలు, పట్టణాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో అధికారులు, నాయకులు పాల్గొని మొక్కలు నాటారు. పరిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, దోమల నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా క్రీడలు, యువజన శాఖ ఆధ్వర్యంలో గురువారం సంగారెడ్డిలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ మైదానంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ హాజరై మొక్కలు నాటారు. విద్యార్థులు మైదానం పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉన్నదన్నారు. ఇంటితోపాటు పరిసరాలను శుభ్రంగా ఉంచాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా క్రీడలు, యువజన శాఖ అధికారి ఖాసీమ్ బేగ్, జిల్లా క్రీడలు, యువజన శాఖ సూపరింటెండెంట్ జావేద్ అలీ, యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కూన వేణుగోపాల కృష్ణ, పట్టణంలోని వివిధ కళాశాలల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌ను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

### మాజీ ఎమ్మెల్యే పరామర్శ

నారాయణఖేడ్, ఆగస్టు 8: కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న నారాయణఖేడ్ మండలం బాణాపూర్ మాజీ సర్పంచ్ బసప్పను గురువారం మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనారోగ్యంతో చికిత్స పొంది ఇంటికి తిరిగివచ్చిన తుర్కపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త అవుసుల పండరిని పరామర్శించారు. తుర్కపల్లి గ్రామానికి చెందిన గోవిందు నర్సింహులుకు మంజూరైన రూ.36 వేల చెక్కును అందజేశారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పరమేశ్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, మల్‌గొండ, విఠల్‌గౌడ్ ఉన్నారు.

***సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత***

కల్హేర్, ఆగస్టు 8: కల్హేర్ మండలం ఫత్తేపూర్ గ్రామానికి చెందిన నర్సమ్మకు సీఎంఆర్ఎఫ్ కింద మంజూరైన రూ.24,000 చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ నర్సింహారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాంసింగ్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, నాయకులు సాయిగొండ, అంజయ్యసాగర్, సాయిగొండ, అంజిగొండ పాల్గొన్నారు.

### 'పాలిటెక్నిక్'లో స్పాట్ అడ్మిషన్లు

నారాయణఖేడ్, ఆగస్టు 8: నారాయణ